క్లుప్తంగా

జములమ్మ, పరశురాముడి కల్యాణానికి ఆహ్వానం



గద్వాల: జములమ్మ, పరశురాముడి కల్యాణ మహోత్సవానికి హాజరు కావాలని ఆలయ కమిటీ చైర్‌పర్సన్ గాయత్రి, ఈఓ పురేందర్‌లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని కోరారు. బుధవారం వారు ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి ఆహ్వానించారు. అనంతరం కల్యాణోత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో శ్రీధర్‌గౌడ్, విజయ్, సతీష్, అభిలాష్‌పాల్గొన్నారు.

భారత్ బంద్‌ను విజయవంతం చేయండి

ఎర్రవల్లి: ఎస్సీ, ఎస్టీ ఉపకులాల వర్గీకరణకు వ్యతిరేకంగా బీఎస్పీ పిలుపు మేరకు బుధవారం నిర్వహించే భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని వ్యతిరేకించిన వారి ప్రాణాలు కాపాడేందుకు అఖిల భారత సంఘాలు చేపట్టిన భారత్‌బంద్‌లో రాజకీయాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రుణమాఫీ కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలి

కేటీదొడ్డి: రూ.2 లక్షల లోపు అర్హత ఉండి రుణమాఫీ కాని రైతులు రైతు వేదికల్లో దరఖాస్తు చేసుకోవాలని మంగళవారం వ్యవసాయాధికారి మహలక్ష్మి తెలిపారు. ప్రభుత్వం రూ.2లక్షల లోపు మూడు విడతల్లో రుణమాఫీ చేసినప్పటికీ అర్హత ఉండి వివిధ కారణాలతో రుణమాఫీ కాని రైతులు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. దరఖాస్తులు మీ సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని రైతులు పూర్తి వివరాలతో నింపి అందించాలని పేర్కొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

మానవపాడు: మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ఆయూష్ తరుపున 50 ఏళ్ల పైబడి మోకాళ్ల నొప్పులు ఉన్న వారికి బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆయూష్ డాక్టర్ ఖమ్రూనీసాబేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు వైద్యులు పరీక్షలు చేయనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో 50ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎంపీని సన్మానించిన నాయకులు

ఎర్రవల్లి: మండల కేంద్రంలో మంగళవారం నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గంలో ఎంపీ పలు కార్యక్రమాలకు హాజరై తిరిగి వెళ్తుండగా, ఎర్రవల్లి కూడలిలో పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అలంపూర్ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు జోగుల రవి, మండలాధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, నాయకులు మధునాయుడు, ఉస్సేన్, ఉమాపతి నాయుడు ఉన్నారు.

28న చలో కలెక్టరేట్

అయిజ: రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా 28న చలో కలెక్టరేట్ చేపడతామని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడారు. ప్రాజెక్టులు, కా ల్వల్లో పూడిక తీత పనులకు ప్రభుత్వం శ్రీకా రం చుట్టిందని, వాటిలో జూరాల, ఆర్డీఎస్ ప్రాజెక్టులు లేకపోవడం విచారకరమన్నారు. నిరసనకు తెలిపేందుకు రైతులు పెద్ద ఎత్తున కలెక్టరేట్‌కు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెంకట్రాములు, ఆంజనేయులు, వినో ద్, భీమన్న, స్వామిదాసు, కృష్ణ, సలీం, రాజా రత్నం పాల్గొన్నారు.

నేడు గద్వాల బంద్

గద్వాలటౌన్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం గద్వాలలో బంద్ నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు కోట నుంచి ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. వ్యాపార, వర్తక, దుకాణదారులు, విద్యాసంస్థలు, ఇతర సంఘాలకు బంద్ సమాచారం ఉండటంతో స్వచ్ఛందంగా నిరసన ర్యాలీలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. హిందువులందరు నిరసన ర్యాలీలో పాల్గొని బంద్‌కు సహకరించాలని నిర్వాహకులు కోరారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

మల్దకల్: గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని డాక్టర్ స్వరూపరాణి సూచించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశాలు ఉన్నారు.



సాతర్ల వాగును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు



వాగు నీటి ఉధృతి వల్ల ఆర్. గార్లపాడు వద్ద ఆగిపోయిన ఆర్టీసీ బస్సు

వర్ష బీభత్సం

- పొంగిపొర్లిన వాగులు
- నీటి మునిగిన పంటపొలాలు
- ఆదుకోవాలని రైతుల వేడుకోలు
- గ్రామాల మధ్య నిలిచిపోయిన రాకపోకలు
- సాతర్ల వాగును పరిశీలించిన అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు

సాక్షి, నెట్‌వర్క్ : కేటీదొడ్డి మండలంలో వెంకటాపురం, నందిన్నె, కేటీదొడ్డి, కుచినెర్ల గ్రామాల్లో మంగళవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి వరి పంట గెట్లు తెగిపోయాయి. ఎర్రవల్లి మండలంలో 96.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఆర్.గార్లపాడు, సాసనూలు, షేకుపల్లి, సాతర్ల గ్రామాల సమీపంలో పెద్దవాగులు ఉధృతంగా ప్రవహించి రాకపోకలు నిలిచాయి. సాతర్ల వాగును అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు పరిశీలించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా జేసీబీతో వెంటనే మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాగుల ఉధృతి వల్ల ఆర్టీసీ బస్సులు వెను తిరిగి వెళ్లిపోయాయి. పాఠశాల, కళాశాలల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. ఆయా గ్రామాలలో వరి, మిరప, పత్తి పంటలు నీటిలో మునిగాయి. అయిజలో 116.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. కుంభవృష్టిగా వర్షం పడడంతో దుర్గానగర్, భరత్‌నగర్, కాలమ్మపేట, గాజులపేటతో పాటు కాలనీలు చెరువులను తలపించాయి. ఇళ్లల్లో ఆహార ధాన్యాలు తడిసిపోయాయి. అయిజ పెద్ద వాగు, పోలోనివాగు, ఉత్తనూరు, సింధనూరు వాగులు పొంగిపొర్లాయి. పోలోనివాగుపై నిర్మిస్తున్న వంతెన పక్కన ఏర్పాటు చేసిన అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోయింది. పంట పొలాలు నీటమునిగి, భారీగా పంటనష్టం సంభవించింది. తూంకుంట శివారులో నెట్టెంపాడు ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన పంట కాల్వలు తెగిపోయి పొలాలను వరదనీరు ముంచెత్తింది. గట్టు మండల కేంద్రంలో 70.4 మి.మీ.గా నమోదైంది. గట్టు చెరువు కాల్వ వర్షం వల్ల ప్రవాహం మళ్లీ ప్రారంభమైంది. బోయలగూడెం గ్రామానికి చెందిన రైతు అబ్రహంను కోలుకోకుండా చేసింది. భారీ వర్షానికి సీడ్‌పత్తి పొలంలో వాగు నీరు పొంగి పొర్లడంతో కాయ పట్టిన సీడ్ పత్తి పంట నీటి దాటికి నేలకొరిగింది. మానవపాడు మండలంలో 31 మి.మీ.గా నమోదైంది. గోకులపాడు-మానవపాడు రోడ్డు విద్యుత్ తీగలపై చెట్టు కుప్పకూలింది. మానవపాడు-అమరవాయి పెద్ద వాగు పొంగింది. వర్షానికి రహదారిపై కొట్టుకొచ్చిన ముళ్ల కంపను మానవపాడు ఎస్ఐ చంద్రకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు తొలగించారు. మానవపాడు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌కు రావడానికి భారీ వర్షం కురవడంతో వాగులు దాటలేక విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. అమరవాయి, పెద్దపోతులపాడు, నారాయణపురం, కలుకుంట్ల, మద్దూరు, ఏ.బుద్దిపాడు ప్రజల రాకపోకలు నిలిచాయి. అలంపూర్ మండలంలోని కోనేరు, లింగస్వాయి, బుక్కాపురం, తదితర గ్రామ శివారులో భారీ వర్షానికి పంటలు తడిసి ముద్దయ్యాయి. కాశీపురంలో వర్షానికి నీళ్లు రోడ్లపై నిలిచి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. రాజోళి మండల కేంద్రంలో వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, ఏఈఓ ధీరజ్‌లు నీట మునిగిన పంటలను పరిశీలించారు. ఎక్కడెక్కడ పంటలు నీట మునిగాయో రైతుల ద్వారా వివరాలు సేకరించారు. ఉండవెల్లి మండలంలో 5 సెం.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. మండల కేంద్రంలో అనుసూయమ్మ కాలనీలో వాగు పొంగి పొర్లింది. మెన్నిపాడులో లోలెవల్ బ్రిడ్జిపై నీరు పారడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. గతంలో కలుగోట్ల వాగులో యువతి కొట్టుకుపోయింది. దీంతో అక్కడ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. వడ్డేపల్లి మండల పరిధిలోని జూలెకల్ వాగు, జూలెకల్ స్టేజీ సమీపంలో అలంపూర్-రాయచూర్ ప్రధాన రహదారిలో వాగు ఉధృతంగా ప్రవహించింది. దీంతో మోటార్‌సైకిళ్లు, ఆటో లు, కార్లపై వెళ్లే ప్రయాణికులు వాగులు దాటలేక మూడు గంటలపాటు ఇరువైపుల నిల్చోవల్సి వచ్చింది. అలంపూర్-రాయచూర్ ప్రధాన రహదారిపై కలుకుంట్ల, బొంకూరు వాగులపై పెద్ద బ్రిడ్జిలు నిర్మించి జూలెకల్ వాగును విస్మరించడంతో సమస్య తలెత్తుతోంది. జక్కిరెడ్డిపల్లి, శనిగపల్లె, తిమ్మాజిపల్లి, షాబాద్, ఇటిక్యాల, ఉదండాపురం వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.



అయిజ మండలం తూంకుంట శివారులో నీటమునిగిన మిరుప పంట



గట్టు శివారులో పత్తిపంటలో పారుతున్న నీరు



మానవపాడు-అమరవాయి వాగులో ముళ్లకంపను తొలగిస్తున్న పోలీసులు

సీఎంకు రాఖీ కట్టిన జెడ్పీ మాజీ చైర్‌పర్సన్



సీఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కడుతున్న జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత

గద్వాలటౌన్: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని సీఎం రేవంత్‌రెడ్డికి మంగళవారం జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత రాఖీ కట్టారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో సీఎంకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గద్వాలకు వచ్చిన మల్లురవికి రాఖీ కట్టారు. వీరితో పాటు జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్‌కు రాఖీ కట్టారు. ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం సభ్యులు సైతం మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్‌కు, కార్యాలయంలోని వివిధ విభాగాల్లో ఉన్న అధికారులకు, కౌన్సిలర్లకు రాఖీలు కట్టారు. సమాజంలో ప్రేమ, సుఖ శాంతులను పెంచేందుకు అందరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ అన్నారు. సోదరభావం, తోటి వారికి సహాయం అందించే గుణాలను పెంచుకోవాలని సూచించారు.

రక్తదానంతో ప్రాణాలు నిలుస్తాయి



రాజోళి: రక్తదానం చేస్తే ఇతరుల ప్రాణాలు కాపాడవచ్చని చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు శివరామయ్య అన్నారు. ఈ నెల 22న చిరంజీవి జన్మదినం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని పీర్ల మసీదు ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 28 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు ఆయన తెలిపారు. పేదలకు మేలు చేసే లక్ష్యంతో చిరంజీవి పేరిట ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు హుస్సేన్, జెడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు నిషాక్, గెజిటెడ్ హెడ్మాస్టర్ భగీరథ రెడ్డి, సురేష్, గ్రామ పెద్దలు గంగిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మాణిక్యరెడ్డి పాల్గొన్నారు.

హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి



గద్వాల అర్బన్: జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం అదనపు కలెక్టర్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగస్వామి మాట్లాడారు. సంక్షేమ హాస్టల్లు సమస్యలకు నిలయాలుగా మారాయని, నాణ్యమైన భోజనం అందించడంలో వార్డెన్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని, వార్డెన్లు సమయ పాలన పాటించాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, ప్రేమ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

నీటి సమస్య పరిష్కారమయ్యేనా?

- లీకేజీ అవుతున్న వాటర్ గ్రిడ్ పైప్‌లైన్
- మేడికొండలో తీరని నీటి సమస్య

అయిజ: ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ఇంటింటికి ట్యాప్ కనెక్షన్ ఏర్పాటు చేసింది. దానివల్ల స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేసింది. మండలంలోని మేడికొండలో తరుచూ పైప్‌లైన్ లీకేజీల వల్ల తాగునీటి సరఫరా సాఫీగా సాగడంలేదు.

తాగునీటి సమస్య..

మేడికొండలో 1300 గృహాలున్నాయి. సుమార్ 6,500 జనాభా ఉంది. గ్రామంలో ఐదు ఓవర్‌హెడ్ ట్యాంకులు ఉన్నాయి. మిషన్ భగీరథ పైప్‌లైన్ ద్వారా మూడు ఓవర్ హెడ్ ట్యాంకులకు తాగునీటినిని సరఫరా చేస్తున్నారు. బోర్‌వెల్స్ ద్వారా రెండు ఓవర్‌హెడ్ ట్యాంకులకు అందిస్తున్నారు. తరుచూ మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ అవుతుండడంతో తాగు నీటి సమస్య తలెత్తుతోంది.



లీకేజీ అయిన మిషన్ భగీరథ పైప్‌లైన్

శాశ్వత పరిష్కారం చేయడంలేదు..

మేడికొండకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసేందుకు జంక్షన్ నుంచి 1.5 కి.మీ పైప్‌లైన్ చేసి మూడు ఓవర్‌హెడ్ ట్యాంకులకు నీటిని సరఫరా చేస్తున్నారు. రెండేళ్ల నుంచి ఇప్పటి వరకు 10సార్లు లీకేజీ అయ్యింది. ఎంఎస్ పైప్‌ను తొలగించి దాని స్థానంలో డీఐ పైప్ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చేయాలని ప్రజలు కోరుతున్నారు.



నీరులేక ఖాళీగా ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులు

శాశ్వత పరిష్కారం చేయాలి



గ్రామంలో రెండేళ్లుగా అనేక సార్లు పైప్‌లైన్ లీకేజీ అ య్యింది. పైప్‌లైన్ లీకేజీ అయిన ప్రతిసారి తూతూ మంత్రంగా మరమ్మతులు చేపట్టి వెళ్తున్నారు. కొన్ని రోజులకు మళ్లీ పైప్‌లైన్ లీకేజీ అవుతుంది. గతంలో ఏర్పా టు చేసిన పైప్‌లైన్‌ను తొలగించి కొత్త పైప్‌లైన్ వేస్తే బాగుంటుంది.

– సూర్యారెడ్డి, మేడికొండ

డీఐ పైప్ ఏర్పాటు చేయాలి



గతంలో ఎంఎస్ పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. భూమి లోపల ఏర్పాటు చేయాల్సిన పైప్‌లైన్ భూమిపై ఏ ర్పాటు చేయడంతో అది తుప్పు పడుతుంది. వాహనాలు పైప్‌లైన్‌పై వెళ్లినప్పుడు లీకేజీ అవుతుంది. ఎంఎస్ పైప్‌లను తొలగించి డీఐ పైప్‌లు అమర్చితే సమస్యకు పరిష్కారం అవుతుంది.

– సామేలు, మేడికొండ

నివేదిక పంపించాం..

మేడికొండలో తలెత్తుతున్న తాగునీటి సమస్యపై ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం. గ్రామంలో రాక్ సాయిల్ ఉండడంతో ఎంఎస్ పైప్‌లైన్ భూమి పై భాగాన నిర్మించాల్సి వచ్చింది. అది తప్పుపట్టి తరుచు లీకేజీ అవుతుంది. ఎంఎస్ పైప్‌లను తొలగించి డీఐ పైప్‌లను అమర్చడానికి సాధ్యపడదు. మొత్తం డీఐ పైప్ అమర్చాల్సి ఉంటుంది. దానికోసం టెండర్ వేయాల్సి వస్తుంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడుతాం

– వెంకట్రామ్ నాయక్, వాటర్ గ్రిడ్ డీఈఈ

పేదలకు ఆర్థిక చేయూత సీఎంఆర్ఎఫ్



శాంతినగర్‌లో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్: నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. కర్నూల్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో సీఎం సహాయ నిధి చెక్కును బాధితులకు మంగళవారం ఎమ్మెల్యే అందజేశారు. వడ్డేపల్లి మున్సిపాలిటీలోని గాంధీనగర్‌కు చెందిన ముక్తేశ్వరప్రసాద్‌కు సీఎం సహాయ నిధి నుంచి రూ.1.70 లక్షల చెక్కు మంజూరైనట్లు తెలిపారు.రాజోళి మండలం తుమ్మిళ్ల గ్రామానికి చెందిన భాస్కర్ ఆచారికి సీఎం సహాయ నిధి రూ.27 వేల చెక్కు, చిన్న ధన్వాడకు చెందిన హెచ్ మార్కుకు రూ.14 వేల చెక్కు మంజూరైనట్లు తెలిపారు. వీరితో పాటు నాగేశ్వర్ రెడ్డి, రఘురెడ్డి, కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, రఘురెడ్డి, మైపాల్ రెడ్డి, బాబి, రవిరెడ్డి, రంగన్న ఉన్నారు.

శాంతినగర్: సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల పేదలకు ఆర్థిక చేయూత లభిస్తుందని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. శాంతినగర్‌లోని టీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం గ్రామాలకు చెందిన 19మంది లబ్ధిదారులకు సంబందించి రూ.4,93,500 చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రవికుమార్, రఘురెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనుగౌడ్, భీమిరెడ్డి, ఇంద్రయ్య శెట్టి, సూర్యప్రకాష్‌రెడ్డి, భీమన్న, నూరి ఉన్నారు.

బోధనలో సమూల మార్పు చేయాలి



అలంపూర్ చౌరస్తా సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ శివప్రసాద్

అలంపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో బోధనలో సమూల మార్పులు చేయాలని ఉండవెల్లి ఎంఈఓ శివప్రసాద్ అన్నారు. అలంపూర్ చౌరస్తాలోని డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉండవెల్లి మండల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంఈఓ శివప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎన్‌ఓలు రామకృష్ణ, విష్ణువర్ధన్‌లు ప్రధానోపాధ్యాయులకు పాఠశాలల అభివృద్ధిపై వివరించారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందించే బోధనతో పాటు మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. ఎఫ్ఆర్ఎస్, ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీ, మధ్యాహ్న భోజనం, పాఠశాల విద్యయాప్‌ల డౌన్‌లోడ్స్, ఏపీసీ పనులు, పనుల క్రమబద్ధీకరణ వంటి అంశాలను ప్రధానోపాధ్యాయులకు వివరించారు. సమావేశంలో జీహెచ్‌ఎంలు ప్రేమలత, అనితబాయి ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

శాంతినగర్: తరగతుల వారీగా విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఎమ్మార్సీలో అందజేయాలని ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ నరసింహ సూచించారు. వడ్డేపల్లి మండలంలోని ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయల సమావేశం ఎమ్మార్సీ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణకు హరితహారం, పీటీఎం ఆన్‌లైన్, రెండో జత యూనిఫాంలు, డీసీఈబీ పరీక్ష ఫీజు, పీఎం పోషణ్, ఎన్ఎంఎంఎస్, ఎఫ్ఏ-1 ఆన్‌లైన్ నమోదు, లీవ్ అకౌంట్, ఏపీసీ వర్క్ ప్రోగ్రెస్ గురించి ప్రధానోపాధ్యాయులతో ఎంఈఓ చర్చించారు. సమావేశంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భగీరథరెడ్డి, హరుణ్ రషీద్, వెంకటేశ్వర్‌రెడ్డి, పీఎస్, యూపీఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పరమేష్, శాంతయ్య, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సృజన పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీకి ఘన నివాళి



ఎర్రవల్లి కూడలిలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎర్రవల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సోమనాద్రి, నర్సింహ, వెంకటేష్, ఈదన్న, రాముడు, ఉస్సేన్, మద్దిలేటి, కార్యకర్తలు ఉన్నారు.

అయిజ: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీసీసీ అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి మాట్లాడారు. కార్యక్రమంలో సాంబశివుడు, మధుకుమార్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోపాల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా నా యకులు రమేష్, మద్దిలేటి, రవి, బుచ్చిరెడ్డి, పాండు, దామోదర్ గౌడు, వెంకటేష్, శ్రీరాములు పాల్గొన్నారు.

హత్య చేసిన వారిని ఉరి తీయాలి



ర్యాలీ చేస్తున్న అఖిపక్షం కమిటీ నాయకులు

అయిజ: కోల్‌కతా పీజీ వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్యకు కారకులైన వారిని వెంటనే ఉరి తీయాలని అయిజ అఖిలపక్ష కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. వైద్య విద్యార్థినికి జరిగిన సంఘటనపై నిరసన తెలుపుతూ మంగళవారం మండల కేంద్రంలో పాతబస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు అఖిలపక్షం కమిటీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. వైద్య విద్యార్థినికి జరిగిన అన్యాయంపై విచారణ వేగవంతం చేయాలని, నేరంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన వారిందరికి కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలపక్షం కమిటీ నాయకులు ఆంజనేయులు, వెంకట్రాముడు, పల్లయ్య, తాహేర్, తిరుమలరెడ్డి, వీరేష్, విజయభాస్కర్‌రెడ్డి, వినోద్ కుమార్, సలీం, భగత్‌రెడ్డి, నరసింహులు, స్వామిదాసు, సుధాకర్‌గౌడ్, భీమన్న, శరణప్ప, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

సేవలు మరువలేనివి



అయిజ: వ్యవసాయ అధికారిగా రైతులకు చేసిన సేవలు మరువలేనివని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ అన్నారు. మండలంలో కొన్ని సంవత్సరాల పాటు వ్యవసాయ అధికారిగా పనిచేసి చేవెళ్లకు బదిలీ అయిన శంకర్‌లాల్‌ను మంగళవారం రైతు వేదికలో రైతులు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమానికి డీఏఓ హాజరై మాట్లాడారు. శంకర్‌లాల్ రైతులకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నూతన మండల వ్యవసాయ అధికారి జనార్ధన్, సింగిల్ విండో ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, ఏఈఓలుపాల్గొన్నారు.

నిర్లక్ష్యానికి వివాహిత బలి

శాంతినగర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలులో ప్రైవేట్ డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల వివాహిత(26) మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే.. వడ్డేపల్లి మండలంలోని తనగలకు చెందిన హెచ్.మాధవి (26) మెడపై కనిత ఏర్పడింది. కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ నిమిత్తం చేర్పించారు. నెక్ సర్వేకల్ సర్జరీ చేయాలని సూచించారు. ఆపరేషన్‌కు వెంటనే డబ్బు చెల్లించాలని చెప్పగా, డిపాజిట్ చేసిన అనంతరం ఆదివారం సర్జరీ చేశారు. సర్జరీ చేసిన 24 గంటల్లోపే సోమవారం యువతి మృతిచెందింది. డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే మృతి చెందిందని బంధువులు ఆస్పత్రి ముందు ఆందోళన చేశారు. ఆస్పత్రి యాజమా న్యం బాధిత కుటుంబసభ్యులతో చర్చించి, ఆర్థికంగా ఆదుకుంటామని ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో సమస్య సద్దుమనిగింది. సోమవారం సాయంత్రం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.

రుణమాఫీపై అభిప్రాయ సేకరణ

మానవపాడు: ప్రభుత్వం రుణమాఫీ చేయడంతో రైతుల సమస్యలపై మంగళవారం ఏడీఏ సక్రియ నాయక్ రైతుల అభిప్రాయాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రుణమాఫీ కాని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు పేర్కొన్నారు. ఆధార్‌లో, పాస్ బుక్కులో చిన్నచిన్న లోపాల వల్ల జాబితాల్లో పేర్లు రాలేదని తెలిపారు. వాటిని సరిచేసుకొని అగ్రికల్చర్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

